


నవభూమి
వరంగల్
అనుబంధం
25 మార్చి ,2025 మంగళవారం పేజీలు:5
www.epaper.navabhoomi.in


### ఐక్యమత్యమే

# మహాబలం

- రాయపర్తి మస్జీద్ ఏ నూర్‌లో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దావత్ ఇఫ్తార్ విందు
- సంతోషం వ్యక్తపరిచిన రాయపర్తి ముస్లిం సోదరులు



**రాయపర్తి మార్చి 24 (నవభూమి)** :రాయపర్తి మండల కేంద్రంలో ని స్థానిక మస్జీద్ ఏ నూర్ లో..రంజాన్ పండుగ ఉపవాస దిక్ష లు సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దావత్- ఇ - ఇఫ్తార్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న.రాష్ట్ర మాజీ మంత్రిపాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసంలో తరచుగా ఇస్తారు విందు ఇవ్వడం జరుగుతుంది అవసరమైన సౌకర్యాలను కూడా సమకూర్చడం జరిగింది ఇకపైన కూడా ఎలాంటి అవసరాలైనా కూడా ముందుంటానని మరియు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గమరియు కేటీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ ముస్లింల పట్ల సుముఖంగా ఉందని ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసంతో ఉన్న ముస్లిం సోదరులందరికీ కూడా ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను కోరుకున్నారు ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరువు పార్టీ శ్నివాస్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలో పాల్గొంటూ అల్లాను ప్రార్థించడం మరియు ముస్లిం సోదరుల యొక్క సుఖ సంతోషాలు వారి ఆయు ఆరోగ్యాలు ఉండాలని శ్రీనివాస్ రెడ్డి కోల్కోవడం జరిగింది మరియుఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బిఆ ర్ఎస్ పార్టీ నాయకులు జినుగు అనిమిరెడ్డి , లేత ఆకులరంగారెడ్డి ,రంగు కుమార్ ,గారే నరసయ్య, చందు రామ్ యాదవ్, యూసఫ్ ,అక్బర్ రిపోర్టర్ సురేందర్ రాథోడ్ , పూస మధు, అష్రాఫ్ అలీ అయితా రామచంద్రర్, ముద్ర బోయిన సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి నాయకులుబి ఈ కార్యక్రమం లో మజ్జిదే నూర్ సదర్ సాహెబ్ ఎండి హుస్సేన్ మరియు నాయబ్ సదర్ ఎండి ఇక్బాల్ ఎండి నయీమ్, ఉస్మాన్ ఎండి ,ఖాసిం సాహెబ్ ,ఎండి, మోజిన్ సాబ్ చాంద్ మియా, ండి యాకూబ్, అక్బర్ ఎండి ,ఎండి గౌస్ ఎండి ఫయాజ్ ,ఫెరోజ్ ఎండి హైమద్ ఎండి చోటు ఎండి మహబూబ్ ,ఫెరోజ్ ఆర్టీసీ, ఎండి అస్గర్ ,ఎండి అష్ఫర్ అలీ , ఎండి అక్బర్ ఎండి మహమ్మద్ రియాజ్ ఎస్కే రఫీ, మొహమ్మద్ మైను ,భాషా మియా ఎస్ కే రఫీక్ ,,ఫిరోజ్ అఫ్రోజ్, ఎండి ఉమర్ ఉండే మొహమ్మద్ షన్ను మొయినుద్దీన్, ఎండి మనన్ ముస్లిం సోదరులు ఐక్యమత్యమే మహాబలంగా పరమ పవిత్రమైన రంజాన్ నెల సందర్భంగా ఇచ్చిన దావత్ ఏ ఇఫ్తార్ పట్ల సంతోషం వ్యక్త పరచడం జరిగింది దయాకర్ రావు శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి వారి పట్ల సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### నేర నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు

# నిర్వహించాలి



ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**మహబూబాబాద్ టౌన్ మార్చి 24, నవభూమి:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, షీ టీమ్స్ కార్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, అక్కడి పనితీరును సమీక్షించి, మహిళా భద్రత, హక్కుల పరిరక్షణ, హింసా వివరాలు, కేసుల ప్రగతి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలపై జరిగే నేరాలను పూర్తిగా అరికట్టేందుకు షీ టీమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. బాధితులకు తక్షణ సహాయం అందించడంతో పాటు, న్యాయం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాయి. మహిళా పోలీస్ స్టేషన్లను మరింత బలోపేతం చేసి, ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ నిర్వహిస్తున్న కార్యకలాపాలను ఎస్పీ సమీక్షించారు. కాలేజీలు, కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ ప్లేసుల్లో మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈవ్-టీజింగ్, సైబర్ నేరాలు, వేధింపులపై నిర్వహిస్తున్న ఆపరేషన్ల గురించి ఆర్ఎస్ఐ సునందా నుంచి వివరాలు తెలుసుకున్నారు. మహిళల భద్రతకు సంబంధించి హెల్ప్‌లైన్ నంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎస్పీ మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, నేర నివేదికలు, పెండింగ్ కేసులు, బాధితులకు అందిస్తున్న సహాయం, కౌన్సెలింగ్ సేవలు, స్టేషన్‌లో మహిళా సిబ్బంది సంఖ్య గురించి సమీక్షించారు. బాధిత మహిళలతో మాట్లాడి, వారికి పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి అందించాల్సిన సహాయంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మహిళలకు అత్యవసర సేవలు వేగంగా అందించేందుకు 24/7 మానిటరింగ్ చేయాలని, మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్పందనా వ్యవస్థను మరింత మెరుగుపరచాలని, పోక్సో, గృహహింస, వేధింపుల కేసుల్లో బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని, మహిళలపై నేరాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సీఐ సరవయ్య, ఎస్ఐ దీపిక, షీటీమ్స్ ఆర్ఎస్ఐసునందా,ఎస్ఐ ఆనందంసిబ్బంది పాల్గొన్నారు.

### మండల కేంద్రంలో తెలంగాణ

# ఉద్యమ కారుల చైతన్య యాత్ర



# ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా డాక్టర్ల ర్యాలీ



**మహాముత్తారం మార్చి24 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం ర్యాలీని మండల వైద్యాధికారి డాక్టర్ యన్ సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజలకు మరియు ఆరోగ్య వైద్య సిబ్బందికి మండల వైద్యాధికారి సందీప్ అవగాహన కల్పించారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవ కార్యక్రమం లో భాగంగా కష్టపడి పనిచేసినందుకు మహాముత్తారం పిహెచ్సి నుండి జీ. రవీందర్, కే. సులోచన, ఏ. సుమన్ మరియు జి. సుజాత లకు ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ గారిచే బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డుకు ఎంపికై పొందినారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ డి. దీప్తి, హేమలత, ఏ.గీతాంజలి, మరియు అధికారులు, తదితర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక'పై విస్తృత ప్రచారం

**మంగపేట, మార్చి 24(నవభూమి):**ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం పై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై జనాల్లో అవగాహనా కోసం మంగపేట మండల బిజెపి అధ్యక్షుడు రావుల జానకిరావు అధ్యక్షతన మండల కేంద్రంలో ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశం సోమవారం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జీ జాడి రామరాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి, భర్త పురం నరేష్ హాజరై మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వేరువేరుగా జరగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఆర్థికంగా కూడా దేశ ప్రగతి కుంటుపడుతుంది అని ఈ బిల్లు ప్రాముఖ్యతను పోలింగ్ బూతుల వారిగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు, పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం వల్ల ప్రభుత్వం ఖజానాపై ఆర్థిక భారం తగ్గుతుంది అని ఒకే దేశం ఒకే ఎన్నికలు అమలు చేయడం వల్ల మూలధన పెట్టుబడి పెరగటం మరియు ఆస్తుల సృష్టి పెరుగుతుందని విధానం వల్ల పాలనపై దృష్టిని పెంచుతుంది అని ఒకే దేశం ఒకే ఎన్నికల వల్ల దేశానికి జరిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు, లోడే శ్రీనివాస్, సీనియర్ నాయకులు రామిడి సురేష్ , వెంకట రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు యర్రంగారి వీరన్ కుమార్ ఉపాధ్యక్షులు, రామ గాని నరేందర్ , బూర సుధాకర్ గౌడ్, తంతరపల్లి రామకృష్ణ ఎర్రావుల నరసమ్మ మండల ప్రధాన కార్యదర్శి, బోల్లి కొండ సాంబయ్య, కార్యదర్శులు, శివకుమార్, బట్ట సతీష్, ప్రచార కార్యదర్శి, కాసర్ల మల్లారెడ్డి, గోమాసు సావిత్రి బూత్ అధ్యక్షులు, మూతి రవి, రాజు, సదానందం, బాబురావు, నాగ సాంబయ్య, రోహిత్ కుమార్, సునీల్, బసవయ్య, కాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

◆ దశదినకర్మలకు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



**మంగపేట, మార్చి 24(నవభూమి):**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధన్నూరి పోతురాజు కుమారుడు సాయి కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించాడు. వారి కుటంబానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ ఆదేశాలతో సాయి కుమార్ దశదిన కర్మలకు 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు,జిల్లా ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి దీగొండ కాంతారావు, గంగినేని శేషుగిరిరావు బస్సారికాని నాగార్జున, మైప లాలయ్య,పగిడిపల్లి వెంకటేశ్వర్లు మాజీసర్పంచ్, చిన్నపెల్లి రాంబాబు, బస్సారి హరికృష్ణ, మోడెం సత్యం, చీమల శ్రీనివాస్, బోడ జయరాజు, బోడ బొర్రయ్య, శివ ప్రసాద్ మరియు పాల్గొన్నారు.

# వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

◆ మహబూబాబాద్ ఎస్పీ పిలుపు

**మహబూబాబాద్ టౌన్ మార్చి 24,నవభూమి:** మహబూబాబాద్ జిల్లాలో మహిళల భద్రత కోసం షీ టీమ్ బృందాలు అధికారుల పర్యవేక్షణలో ప్రతిష్ఠాత్మకంగా పని చేస్తున్నాయని జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు. ఆకతాయిల ఆగడాలను అరికట్టడంతో పాటు విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు.రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, విద్యాసంస్థలు, దేవాలయాల సమీపంలో షీ టీమ్ పోలీసులు మఫ్టీ వేషధారణలో ఉంటూ ఆకతాయిలపై నిఘా పెట్టి చెక్ పెడుతున్నారు. మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్య కూడళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.మహిళలు ఎక్కడి నుంచైనా తమకు ఎదురైన వేధింపులపై క్యూఆర్ కోడ్ ద్వారా నిమిషాల్లో ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు. ఆకతాయిల వేధింపులు, అసభ్య ప్రవర్తన ఎదురైతే 100, 112 లేదా 8712656935 వాట్సాప్ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. అలాగే, %ు౯.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో లాగిన్ అవడం ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చని ఆయన వివరించారు.ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని, అలాంటి వారికి షీ టీమ్స్ ఎల్లప్పుడూ అండగా నిలిచి ధైర్యం ఇస్తాయని ఎస్పీ పేర్కొన్నారు.



అవగాహన కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలు, విద్యార్థినులు ధైర్యంగా ఫిర్యాదులు చేసేలా చర్యలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. షీ టీమ్స్‌కు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఆకతాయిల ఆగడాలను వీడియో రికార్డ్ చేస్తున్నారని, కొన్ని సందర్భాల్లో కేసులు నమోదు చేస్తున్నామని ఆయన వివరించారు. బస్టాండ్లు, పాఠశాలలు, కళాశాలల వద్ద మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. 2025లో షీ టీమ్స్ వివరాలు: షీ టీమ్స్ బృందం 1, అవగాహన కార్యక్రమాలు 32, సందర్శించిన ప్రాంతాలు 119, పిటిషన్లు 23, ఎఫ్ఐఆర్ నమోదైన కేసులు 13, రెడ్ హ్యాండెడ్ కేసులు 24, కౌన్సెలింగ్ చేసినవి 34. మహిళలు, విద్యార్థినులు ఆకతాయిల వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ పిలుపునిచ్చారు.

## మండల కేంద్రంలో తెలంగాణ

# ఉద్యమ కారుల చైతన్య యాత్ర

**కాటారం,మార్చి 25 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ కారుల చైతన్య యాత్ర సోమవారం రోజు కాటారం మండల కేంద్రానికి చేరుకుంది.వీరి ఉద్యమ యాత్ర హైదరాబాద్ లో బయలుదేరి కరీంనగర్,పెద్దపల్లి,మంథని, కాళేశ్వరం,కాటారం,భూపాలపల్లి,పర్కాల,ములుగు,వరంగల్ మీదుగా తిరిగి హైదరాబాద్ కు చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. కాళేశ్వరం నుండి కాటారం మండల కేంద్రానికి వచ్చిన ఉద్యమ కారుల చైతన్య యాత్ర ను మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగా ఉద్యమ కారులు ఊరు చివరిలో వారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర,జిల్లా అధ్యక్షులను, మహిళా అధ్యక్షురాలు ను సన్మానించి,డప్పు చప్పుల్ల మధ్య ర్యాలీగా మండల కేంద్రానికి తీసుకువచ్చారు.రాష్ట్ర,జిల్లా,మండల ఉద్యమ కారులు ఆద్వర్యంలో వారి సమస్యలను,డిమాండ్ల ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేస్తూ, ప్లే కార్డ్స్ తో నిరసన తెలియ జేసారు.తదుపరి మండల కేంద్రంలో ఉన్నటువంటి జాతిపిత మహాత్మాగాంధీ,డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్,చాకలి ఐలమ్మ,మాజీ శాసనసభ స్పీకర్ శ్రీపాద రావు,కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్,మహిళా విభాగ్ అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఈరెండ్ల గట్టయ్య,మండల నాయకులు జనగామ కర్నాకర్ రావు,బొమ్మ సమ్మిరెడ్డీ,వొన్న వంశవర్ధన్ రావు,మహేష్ రవీందర్ రావు,దోమల సమ్మయ్య,కంకణాల తిరుపతి రెడ్డి,గంగిరెడ్డి లచ్చిరెడ్డి,అయిత మధుసూదన్ రెడ్డి,ఉద్యమ కారులు,పాఠశాల విద్యార్థులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన జయరాం రెడ్డి



**మంగపేట, మార్చి 24(నవభూమి):**మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో సోమవారం పలు సిసి రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు మైలా జయరాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ చొరవతో మంగపేట మండలానికి 3.60 (మూడు కోట్ల అరవై లక్షల రూపాయలు ) మంజూరు అవ్వగా అందులో 25 లక్షల రూపాయలు రాజుపేట గ్రామానికి మంజూరు చేసారని జయరాం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లోజిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నావారికి శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్టు చేయూత



**మంగపేట, మార్చి 24(నవభూమి):**మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామానికి చెందిన చౌలంబాలకృష్ణ ఇటీవల మరణించగా వారి కుటుంబ పరిస్థితి గురించి ఆ గ్రామవాసి చౌలంనవీన్ ద్వారా తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్టు చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ , ట్రస్ట్ చైర్మన్ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతుల కంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి సహాయంగా 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్, ట్రస్టు సభ్యులు నన్నే బోయిన సాంబయ్య, గ్రామస్తులు దుబ్బా గోవర్ధన్, దుబ్బగట్ల నగేష్, దుబ్బగట్ల సంపత్, బొగ్గుల కృష్ణమూర్తి, చౌలం వీరస్వామి, బడుగుల కృష్ణ, పాల్గొన్నారు,

# పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ

**మంగపేట, మార్చి 24(నవభూమి):**మంగపేట మండలంలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. దీంతో మంగపేట ఎస్ ఐ టీవీఆర్ సూరి సోమవారం మండలంలో ని కమలాపురం, మంగపేట, రాజుపేట పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా సమస్య లేకుండా చర్యలు తీసుకొన్నామని చెప్పారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సమర్థవంతంగా నిర్వహిస్తామని సూరి తెలిపారు.




### ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి

# వెంటనే పరిష్కరించాలి

- మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలు తనిఖీ చేయాలి
- ప్లాస్టిక్‌రహితసమాజంకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ టౌన్ మార్చి 24, నవభూమి:** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీర బ్రహ్మాచారితో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. సిరోలు మండలం సీట్ల తండాకు చెందిన ఆంగోతు లచ్చు, వ్యవసాయ పెట్టుబడి సహాయం రైతు భరోసా డబ్బులు ఇప్పించాలని దరఖాస్తు చేశారు. గార్ల మండలం పోచారం గ్రామానికి చెందిన మరికంటి రామయ్య, తాను ఆర్థికంగా నష్టపోయానని, ప్రభుత్వం ఆదుకోవాలని దరఖాస్తు సమర్పించారు. తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామానికి చెందిన బండారి వెంకటమల్లు, తన తండ్రి ఆస్తిని తన పేరు మీదికి మార్పిడి చేయాలని దరఖాస్తు చేశారు. కొత్తగూడ మండలం చింతగట్టు తండా, రైతు గూడెం గ్రామాలకు చెందిన కుమార్, నవీన్ తదితరులు, కొత్తగూడ నుండి రైతు గూడెంకు రోడ్డు, చింతగట్టు తండాకు వంతెన నిర్మాణం, రోడ్డు సౌకర్యాల కోసం దరఖాస్తు చేశారు. నెల్లికుదురు మండలం దుర్గ భవాని తండాకు చెందిన గుగులోతు నరేందర్, తన వర్క్ బిల్లులు ఇప్పించాలని దరఖాస్తు సమర్పించారు. జిల్లా కలెక్టరేట్‌కు (10), రెవెన్యూ విభాగానికి (27), డిఆర్డిఓకు (5), డిపిఓకు (3) ఇలా మొత్తం (84) దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాల్లోని వసతి గృహాలను తనిఖీ చేసి, డైట్ మెనూ, సానిటేషన్, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల స్థితిగతులు, వారికి అందిస్తున్న సౌకర్యాలు, ఉత్తమ ఫలితాల కోసం తీసుకుంటున్న చర్యలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత కార్యాలయాలు, సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లాబీలో డిఆర్డిఓ, మెప్మా మహిళా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టీల్ వాటర్ బాటిల్స్, జ్యూట్ బ్యాగులు, చేనేత వస్త్రాలు, జిల్లాలోని దుర్గాభవాని, మహిళ పొదుపు సంఘం, భవాని స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగుల గృహాలను సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏడీఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్ నాయక్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీడబ్ల్యూఓ ధనమ్మ, జీఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఏపీడీఆర్డీఓ జయశ్రీ, మెప్మా పీడీ విజయ తదితరులు పాల్గొన్నారు.

### ఎండిన పంటలకు

# ఎకరానికి రూ.25వేలివ్వాలి

**ధర్మసాగర్, నవభూమి:** ఎండిపోయిన పంట పొ లాలకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవన్నపేట పంపుహౌస్‌ను ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు టీ రాజయ్య, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి సహా పలువురు పార్టీ నాయకులు, రైతులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టుతో వరంగల్, హనుమకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలప ల్లి, ములుగు, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 5 లక్షల 57వేల ఎకరాలకు రెండు పంటలకు సాగు నీరిచ్చేలా కేసీఆర్ రూపకల్పన చేశారని చెప్పారు. దేవాదుల 3వ దశ కింద రూ.1,494 కోట్లతో రామప్ప చెరువు నుంచి ఉనికిచర్ల వరకు టన్నెల్ పూర్తి చేశారన్నారు. దేవన్నపేట వద్ద పంప్‌హౌ స్ పనులు కేసీఆర్ సర్కారు పూర్తిచేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 15 నెలలుగా పనులు ముందుకు సాగక నాలుగు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో పెట్ట డం వల్ల మోటర్లు నడవని పరిస్థితికి తీసుకొచ్చిందని మండిపడ్డారు. పంప్‌హౌస్ వద్ద ఉన్న భారీ సామర్థ్యం గల మోటర్లు పరిశీలించి అక్కడ ఉన్న లిఫ్ట్ అడ్వయిజర్ పెంటారెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లుతో మాట్లాడామని వివరించారు. ఇప్పటికే నీళ్లు లేక జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో వరి పొలా లు ఎండిపోయి రైతులు ఆగమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మిగిలిన కొద్దిపాటి పంటలకైనా సాగునీరందివ్వాలని అధికారులను కోర గా ఒకటీరెండు రోజుల్లో పంపులు ఆన్ చేసి నీరందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మోటర్లు ఆన్ చేసేందుకు ఆస్ట్రి యా నుంచి వచ్చిన సాంకేతిక నిపుణులతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని కోరారు.



# రైతులకు వెంటనే బోనస్ డబ్బులు చెల్లించాలి

### కాటారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్

### ప్రజావాణిలో కాటారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పణ



**కాటారం,మార్చి 24 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణి లో మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ నాగరాజు కు రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్య లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్న ప్రభుత్వం ఇంకా బోనస్ డబ్బులు జమ చేయలేదు.వెంటనే బోనస్ డబ్బులు జమ చేయాలని,పూర్తి స్థాయి రుణ మాఫీ చెయ్యాలని,అలాగే వర్ష కాలం రైతు భరోసా డబ్బులు ముందస్తు గా రైతుల ఖాతాలో జమ చేయాలని,కౌలు రైతులకు సంబందించిన రైతు భరోసా కు సంబందించిన విధి విధానాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి అని,అప్లై చేసుకున్న ప్రతి రైతు కు సబ్సిడీ యంత్రాలు,డ్రిప్, బోరు సౌకర్యం కల్పించాలి అని లేని పక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తాం అని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొమ్మన భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీశైలం,బొంతల రవి ముదిరాజ్,ఆత్మకూరి స్వామి యాదవ్, ఇంజమూరి సదానందం,చీర్ల అశోక్ రెడ్డి,కోటన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీ సొసైటిల గుర్తింపు పేసా గ్రామ సభ

**మంగపేట, మార్చి 24(నవభూమి):**మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఇసుక క్వారీ సొసైటిల గుర్తింపు పేసా గ్రామ సభ నుమంగళవారం నిర్వహిస్తున్నట్లు మంగపేట ఎంపిడిఓ భద్రు ఒక ప్రకటనలో తెలిపారు.సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూరునాగారం అధికారి ఆదేశాల మేరకు,మంగపేట మండల పరిధిలో గల మల్లూరు గ్రామ పంచాయతీ నందు ఇసుక క్వారీ సొసైటిల గుర్తింపు చేయుటకు గాను పేసా గ్రామ సభను మంగళవారం ఉదయం. 10:30 గంటలకు గ్రామ ప్రత్యేక అధికారి, మల్లూరు అధ్యక్షతన, జిల్లా పేసా కోఆర్డినేటర్, పేసా మొబైలైజర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించబడును అని ఎంపిడిఓ భద్రు తెలిపారు.

# ఇసుక క్వారీ సొసైటీల గుర్తింపు పేసా గ్రామ సభ

**మంగపేట, మార్చి 24(నవభూమి):**మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఇసుక క్వారీ సొసైటిల గుర్తింపు పేసా గ్రామ సభ నుమంగళవారం నిర్వహిస్తున్నట్లు మంగపేట ఎంపిడిఓ భద్రు ఒక ప్రకటనలో తెలిపారు.సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూరునాగారం అధికారి ఆదేశాల మేరకు,మంగపేట మండల పరిధిలో గల మల్లూరు గ్రామ పంచాయతీ నందు ఇసుక క్వారీ సొసైటిల గుర్తింపు చేయుటకు గాను పేసా గ్రామ సభను మంగళవారం ఉదయం. 10:30 గంటలకు గ్రామ ప్రత్యేక అధికారి, మల్లూరు అధ్యక్షతన, జిల్లా పేసా కోఆర్డినేటర్, పేసా మొబైలైజర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించబడును అని ఎంపిడిఓ భద్రు తెలిపారు.




# జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా ప్రశంస పత్రాల అందజేత



**మహాముత్తారం మార్చి24 నవభూమి:** మహాముత్తారం మండలంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పలువురు విశిష్ట సేవలు అందించినందుకు గాను ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకోవడం జరిగింది. హాస్పిటల్లో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గడిపే రవీందర్, పెగడపల్లి సబ్ సెంటర్ ఏఎన్ఎం కోట సులోచన, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న అట్టెం సుమన్, పెగడపల్లి ఆశా కార్యకర్త గడ్డం సుజాత గార్లకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు జిల్లా వైద్యాధికారి మధుసూదన్ గార్లు వారికి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి మండల వైద్యాధికారి డాక్టర్ ఎన్.సందీప్, డాక్టర్ దీప్తి మరియు సిహెచ్ఓ విద్యాసాగర్ అభినందనలు తెలియజేశారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్.. రోడ్డుపై వృధాగా పోతున్న నీరు

**నల్లబెల్లి, నవభూమి:** మిషన్ భగీరథ పైప్ లైన్ కు బొక్క పడింది. పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహర్తించడంతో మిషన్ భగీరథ తాగునీరు వృధాగా పోతున్న సంఘటన నల్లబెల్లి మండలంలో వెలుగు చూసింది. నారక్కపేట గ్రామంలో మండలానికి తాగునీటిని అందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అతి పెద్ద సంపు నిర్మాణం చేసింది. ఈ సంపు ద్వారా ఇదే గ్రామానికి తాగునీటిని అందించేందుకు ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేశారు. అయితే ఈ పైపులైనుకు బొక్క ఏర్పడి 15 రోజులు గడుస్తుంది.ప్రతిరోజు స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీరు రోడ్డుపై వరదలా ప్రవహిస్తున్నా ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పైప్ లైన్ కు పడిన రంధ్రం గుండా గ్రామానికి సంబంధించిన డ్రైనేజ్ పైపులోకి వెళుతుందని ఈ కలుషితమైన నీటిని తాగడం వల్ల గ్రామస్తులతోపాటు మండల ప్రజలు సైతం అనారోగ్యాలకు గురవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి బొక్క పడిన మిషన్ భగీరథ మెయిన్ లైన్ పైపుకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# మేడే డెడ్ లైన్

**హనుమకొండ, నవభూమి:** సుప్రీం కోర్టు తీర్పు మేరకు అజాంజాహి మిల్లు కార్మికులు 318 మంది స్థలాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే డే వరకు గడువు ఇస్తున్నామని, లేనిపక్షంలో కార్మికులతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో అజాంజాహి మిల్లు కార్మిక సంఘ నాయకులు, కార్మికులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల ముందు మిల్లు కార్మికులు ఎకడ కోరితే అకడ స్థలం ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చాడని, ఎన్నికల అనంతరం వారిని మోసం చేశాడని ఆరోపించారు. కార్మికులంతా చందాలు వేసుకొని కార్మిక భవన్‌ను నిర్మించుకున్నారని, అప్పటి నుంచి ధరణి, రిజిస్ట్రేషన్, విద్యుత్ బిల్లు, జీడబ్ల్యూఎంసీ ప్రాపర్టీ టాక్స్‌లో ఉందన్నారు.కార్మిక భవన్ సర్వే నంబర్‌ను 93 నుంచి 90కి మార్చి గొట్టిముకల నరేశ్‌రెడ్డి అనే వ్యక్తికి అప్పగించారన్నారు. 2015లో కొండా సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి వరంగల్ తహసీల్దార్ ద్వారా సర్వే నంబర్ మార్చడంతో పాటు జీడబ్ల్యూఎంసీ అనుమతి తీసుకున్నారన్నారు. కార్మిక భవన్‌కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయని, వ్యవసాయ భూములను మ్యుటేషన్ చేసే హకు మాత్రమే తహసీల్దార్‌కు ఉంటుందని, ఇంటి నంబర్‌తో కాదన్నారు.మున్సిపాలిటీ పరిధిలో ఇంటి నంబర్ ఉన్న భవనాన్ని మ్యుటేషన్ చేసిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని, కార్మిక భవన్ స్థలాన్ని తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. కొండా మురళి ప్రైవేట్ వ్యక్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టింది, సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్మిక భవన్ భూమిని మ్యుటేషన్ చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే అజాంజాహి మిల్లు మూతపడిందన్నారు. ఆనాడు 451మంది కార్మికులుంటే 131 మందికి స్థలాలు ఇచ్చారని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు మిగిలిన 318 మందికి కూడా స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తన ఊపిరి ఉన్నంత వరకు కార్మికుల పక్షాన పోరాటం చేస్తానని నన్నపునేని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మిగిలిన కార్మికులకు స్థలాలు అప్పగించాలని ఏజే మిల్లు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇనుముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల నుంచి తాము తిరుగుతున్నా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. మే డే వరకు చూస్తామని, అప్పటి వరకు న్యాయం జరగకపోతే ఉద్యమం చేపడతామన్నారు. కార్మికులకు స్థలాలు ఎప్పుడో ఇచ్చామని, వారు అమ్ముకున్నారని మంత్రి కొండ సురేఖ అంటున్నారని, అసలు ఇచ్చిందెవరు? అమ్ముకున్నది ఎవరు? బయటకు తీయాలని యశోద డిమాండ్ చేశారు. సమావేశంలో మిల్లు కార్మికులు పాల్గొన్నారు.



నవభూమి


# చీకటి కళ్ళల్లో వెలుగులు

## 45 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి



**కాటారం,మార్చి 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి కంటి సమస్యతో బాధపడే వారిని సుమారు 45 మంది ని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసి వారిని కరీంనగర్ చల్మెడ ఆనందరావు (కంటి) ఆస్పత్రికి తీసుకువెళ్లి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించారు. అలాగే కార్యక్రమంలో కంటి నిపుణులు డాక్టర్.పూదరి దత్తా గౌడ్ పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించారు.ఇలా చూపు లేని వారికి వెలుతురు నింపేల పరీక్షలు చేయించి, అవసరమైతే కంటి చికిత్స చేయించి ఉచితంగా అద్దాలు,మందులు ఇస్తూ,రవాణా సౌకర్యాలు, బోజన సౌకర్యాలు కల్పిస్తూ ఎంతో మందికి బాసటగా నిలిచిన ప్రొపెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతుని పలువురు అభినందించారు.

# గతంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన రాజమల్లయపై ఆరోపణలు సరికావు

**మహాముత్తారం మార్చి24 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గతంలో మూడు సంవత్సరాలు ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన మీస రాజమల్లయ్య పై సరిగా విచారణ జరపకుండా చర్యలు తీసుకోవాలని ఆర్జెడీని కోరడం పట్ల మండల ఉపాధ్యాయులు ఫిర్యాదారుని పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఎం రాజమల్లయ్య మండలంలో ఉపాధ్యాయుల పట్ల స్నేహభావంతో మెలుగుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అటువంటి ఉపాధ్యాయునిపై అక్రమార్కుడు అనే ముద్ర వేయడం సరికాదని మండల ఉపాధ్యాయులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# వెంటనే మోటర్లు ఆన్ చేయాలి



**వరంగల్,నవభూమి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని అడ్డంకులను అధిగమించి దేవాదుల ఫేజ్-3 పనులు పూర్తి చేసేందుకు రూ.1,450కోట్ల నిధులు కేటాయించి పనులు చేశారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రామప్ప నుంచి దేవన్నపేట పంప్‌హౌస్ వరకు టెన్నెల్ పనులు పూర్తి చేసినప్పటికీ మోటర్లు ఆన్ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగహన లేక సకాలంలో మోటర్లు నడవక స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, జనగామ జిల్లాలోని తపాస్‌పల్లి ప్రాంతాల్లో 50శాతం పంటలు ఎండిపోయి రూ.600 కోట్ల మేర నష్టం జరిగిందన్నారు.నీటి పారుదల శాఖ మంత్రి పంప్‌హౌస్ వద్దకు వచ్చి ఏ రాత్రయినా మోటర్లు ఆన్ చేసిన ఇక్కడినుంచి వెళ్తామని చెప్పి వెనుదిరిగారని.. కానీ ఇప్పటి ఎన్ని రాత్రులు గడిచాయో ఆయన గుర్తుంచుకోవాలన్నారు. చేతకాని, చేవలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పల్లా ధ్వజమెత్తారు. కనీసం ఓఎండీకి రూ.6 కోట్లు నిధులు కేటాయించకపోడం వల్ల 34రోజులు ధర్నా చేస్తే అధికారంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా మాట్లడకపోవడం దురదుష్టకరమన్నారు.స్వయంగా తాను ఎస్ఈ, డీఈలతో మాట్లాడి నిధులు ఇప్పించానని పల్లా గుర్తుచేశారు.

# మిషన్ భగీరథ నీళ్లొచ్చేదెప్పుడో..?



**ఖిలావరంగల్, నవభూమి:** ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన జలాలు అందించాలన్న బృహత్తర లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం నిర్లక్ష్యానికి గురవుతున్నది. చిన్న చిన్న సమస్యలుంటే పరిష్కరించి తాగునీరు ఇవ్వాల్సిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఫలితంగా కొన్ని గ్రామాల ప్రజలకు తాగునీరు అందక ఇబ్బందిపడుతున్నారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్‌లోని విలీన గ్రామమైన ఆదర్శనగర్ ప్రజలకు ఇప్పటికీ మిషన్ భగీరథ తాగునీరు ఎలా ఉంటుందో తెలియదు. అధికారుల నిర్లక్ష్యం ఆ గ్రామ ప్రజలకు శాపంగా మారింది.నేటికీ వారు తాగడానికి, వాడుకోడానికి బావి నీటి మీదనే ఆధారపడుతున్నారు. సుమారు 1100 కుటుంబాలు, 1800 ఓటర్లు ఉన్న ఆదర్శనగర్‌కు మిషన్ భగీరథ పైపుల ద్వారా ఇంటింటికీ తాగునీటిని అందించేందుకు నల్లా కనెక్షన్లు ఇచ్చారు. అయితే, అధికారులు నీటిని విడుదల చేయడంలో తలెత్తే సమస్యలను అధిగమించకపోవడంతో నల్లాలు నిరుపయోగంగా మారాయి. గ్రేటర్‌లో విలీనమైన తర్వాత కూడా ఆదర్శనగర్ ప్రజలకు నేటికీ బావి నీరే దిక్కుగా మారింది.పేదల ప్రభుత్వం అని పదేపదే చెప్పుకునే ప్రజాప్రతినిధులు కనీసం తాగునీటి అందించడం విఫలమయ్యారని స్థానికులు విమర్శించారు. ఊరు చివరన ఉన్న బావికి మోటరు బిగించి తాగునీటిని అందిస్తున్నారు. ఆ బావిలో మూగ జీవాలు పడినా, శుద్ధి చేయకపోయిన స్థానికులకు మరోదారి లేక ఆ నీటినే వాడాల్సిన దుస్థితి దాపురించింది. శివనగర్ నుంచి ఆదర్శనగర్ వరకు సుమారు 7 గేట్‌వాల్వ్‌లు ఉన్నాయి. ఇందులో కనీసం నాలుగు వాల్వ్‌లు మూసివేస్తే ఆదర్శనగర్‌కు పుష్కలంగా భగీరథ తాగునీరు అందుతుందని నిపుణలు చెబుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. బల్దియా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటిని సరఫరా చేయకపోతే నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్థానికులు హెచ్చరించారు.గుక్కెడు నీటికోసం తండ్లాట 36వ డివిజన్‌లోని ఏసిరెడ్డినగర్, ఆర్ఎస్‌నగర్ లో గుక్కెడు నీటి కోసం ప్రజలు గో స పడుతున్నారు. ఆర్ఎస్‌నగర్‌లలో నాలుగు గల్లీల్లో తాగునీరు పూర్తిగా రావడం లేదు. పైపుల మరమ్మ తు కోసం గుంత లు తవ్వి నెలలుగడస్తున్నా పట్టించుకునేవారు లేరని స్థానికులు మండిపడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో భగీరథ నీరు ప్రెషర్‌తో రాకపోవడంతో మురికి కాల్వల వద్ద పైపులు కట్ చేసి పట్టుకుంటున్నారు. రెండు లేదా మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా అవుతుందని, వస్తే రెండు బిందెలు కూడా రావడం లేదని మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.స్వచ్ఛమైన తాగునీటిని పట్టుకోవడానికి మురికి కాల్వలోకి దిగాల్సి వస్తున్నదని ఆర్ఎస్‌నగర్ ప్రజలు చెబుతున్నారు. బోర్లు మరమ్మతు చేయాలని అధికారులకు ఫోన్ చేస్తే సిబ్బంది కొరత ఉందని, ఇప్పట్లో కుదరదని చెబుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఇక ఖిలావరంగల్‌లో తాగునీటి సరఫరా సమయ పాలన లేదు. కోటలో ఎక్కువ సంఖ్యలో వ్యవసాయం, గ్రేయిన్ మార్కెట్, వ్యాపార నిమిత్తం ప్రజలు ఉదయం వెళ్లి సాయంత్రం ఇండ్లకు వస్తుంటారు. అయితే, తాగునీటి సరఫరా సరిగా లేకపోవడంతో నీళ్లు పట్టుకునే పరిస్థితి లేదు. దీంతో వాటర్ ప్లాంట్ల నుంచి తాగునీటిని కొనుగోలు చేయాల్సి వస్తున్నదని స్థానికులు తెలిపారు.

# మార్కెట్ కమిటీల్లో సిబ్బంది కొరత

**కాశీబుగ్గ, నవభూమి:** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో 70 శాతానికి పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఉద్యోగులు అధిక పనిభారంతో ఒత్తిడికి గురవుతూ రైతులకు మెరుగైన సేవలు అందించలేకపోతున్నారు. ఈ సంవత్సరం 18 మార్కెట్ల నుంచి వ్యవసాయ ఉత్పత్తులపై ఒక శాతం పన్నుతో ప్రభుత్వం రూ. 121 కోట్ల టార్గెట్ విధించింది. ఇప్పటి వరకు రూ. 75 కోట్ల వరకు చేరుకోగా సీసీఐ, సివిల్ సప్లయ్, ఐకేపీ నుంచి పెద్ద మొత్తంలో మార్కెట్ సెస్ వస్తున్నది. అందులో ఒక్క ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచే ఏడాదికి రూ.66 కోట్ల టార్గెట్ విధించగా రూ. 38 కోట్లకు చేరుకున్నది. అలాగే కాటన్‌పై సీసీఐ, సివిల్ సైప్లెపై సెస్ వస్తున్నది.కాగా జిల్లాలోని 18 వ్యవసాయ మార్కెట్లలో మార్కెటింగ్ శాఖ అంచనా ప్రకారం 234 మంది సిబ్బంది అవసరం ఉండగా ప్రస్తుతం 77 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. అందులో 157 పోస్టులు ఖాళీగా ఉండగా ఐదుగురు ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఔట్ సోర్సింగ్, దినసరిగా సుమారు 400 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. అందులో ఉన్నత శ్రేణి కార్యదర్శి డిప్యుటేషన్‌పై ఉన్నారు. అలాగే స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి మూడు పోస్టులకు ఒకటి, గ్రేడ్-3 కార్యదర్శి ఆరు పోస్టులకు ఒక పోస్టు ఖాళీగా ఉంది. అసిస్టెంట్ కార్యదర్శి ఎనిమిది పోస్టుల్లో నాలుగు ఖాళీగా ఉన్నాయి. సూపర్‌వైజర్ 33 పోస్టుల్లో ఆరు పోస్టులు, పది ఎల్‌డీసీ పోస్టులకు ఒకరే విధులు నిర్వర్తిస్తున్నారు.గ్రేడర్‌లు ఎనిమిదికి ఏడు, అసిస్టెంట్ మార్కెట్ సూపర్‌వైజర్లు 27 పోస్టులకు 24, టైపిస్టు పోస్టులు ఐదుకు ఐదు, జూనియర్ మార్కెట్ సూపర్‌వైజర్ 16 పోస్టులకు తొమ్మిది, బిల్‌క్లర్క్ ఒకపోస్టు, డ్రైవర్ పోస్టులు నాలుగుకు నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే 18 అటెండర్ పోస్టులకు 12, వాచ్‌మెన్ 84 పోస్టులకు74 ఖాళీగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 30 మంది ఔట్ సోర్సింగ్‌పై డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డ్స్ 160, అటెండర్లు 50, వాచ్‌మెన్లు 70, దినసరి 11 మంది పని చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వెంటనే మార్కెట్ కమిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.సగానికి పైగా కారుణ్య నియామకాలే..మార్కెట్ కమిటీల్లో ప్రస్తుతం 77 మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తుండగా, అందులో సగానికి పైగా కారుణ్య నియామకంపై ఉద్యోగం చేస్తున్న వారే ఉన్నారు. మిగతా వారు ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయాల్లో పూర్తిస్థాయి విధులు నిర్వర్తించే సిబ్బంది తక్కువగా ఉన్నారు. ఇందులో కొందరు మాత్రమే అన్ని సెక్షన్లలో పనిచేస్తారు. సక్రమంగా పనిచేసే వాళ్లని వేళ్ల మీద లెక్కించవచ్చు. మిగతా సిబ్బందికి పూర్తిస్థాయిలో పని రాదు. వారు నేర్చుకునేందుకు శ్రద్ధ చూపడం లేదని ఉన్నతాధికారులు చెబుతున్నారు. దీంతో పనిచేసే వారిపైనే అధిక భారం పడుతున్నదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

